సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు నంద్యాల
శుక్రవారం 21 నవంబరు 2025
పేజీలు 8






అంగన్‌వాడీ సెంటర్ వద్ద వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్




అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న చిన్నారులు

**పాములపాడు మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీ కేంద్రంలో ఫుడ్ పాయిజన్ కావడంతో ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురైన సంఘటన పాములపాడు మండల పరిధిలోని మిట్టకందాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే..పాములపాడు మండల పరిధిలోని మిట్టకందల గ్రామంలోని అంగన్వాడి-3 కేంద్రంలో మొత్తం 16 మంది చిన్నారులు విద్యనభ్యసించడానికి వెళ్లుతున్నారు. అయితే బుధవారం రోజు వారీగానే మధ్యాహ్నం అంగన్‌వాడీ నిర్వాహకులు చిన్నారులకు పాలు ,గుడ్లు అందజేశారు. చిన్నారులకు పాలు, గుడ్డు అందజేసిన కొన్ని గంటల్లోనే ఎనిమిది మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురైనట్లు సమాచారం. దీంతో గ్రామంలో ఆందోళన నెలకొంది.

మిగతా 2లో

- 8 మంది చిన్నారులకు అస్వస్థత
- ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స

## మిట్టకందాల అంగన్వాడీలో
# ఫుడ్ పాయిజన్ కలకలం



చిన్నారుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

## వైద్య సేవలు
# సక్రమంగా అందుతున్నాయా..

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను ఆరాతీసిన కలెక్టర్ డా.ఏ.సిరి



రోగుల బంధువులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయా అని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులను ఆరాతీశారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో క్యాజువాలిటీ ఎమర్జెన్సీ వార్డు, మేల్‌ఓపి, క్రిటికల్ ఎమర్జెన్సీ వార్డు, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూడయాగ్నోస్టిక్ బ్లాక్‌లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా క్యాజువాల్టీ ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న చిన్న కేశవ, కొండయ్య, షేక్ ఫాతిమా, రామచంద్రుడుల బంధువులతో మాట్లాడుతూ వైద్యులు చికిత్స ఏ విధంగా ఇస్తున్నారు, ఎప్పుడు అడ్మిట్ అయ్యారు..?,

మిగతా 2లో

# పిల్లలంతా సురక్షితంగా ఉన్నారు..

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- సంఘటన పై పూర్తిగా విచారిస్తున్నాం..
- నీటి కలుషితమా..! డైజేషన్ సమస్య..?

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా పాములపాడు మండల మిట్టకందాల అంగన్‌వాడీ సెంటర్‌కు చెందిన పిల్లలు అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందేనని, పిల్లలు మెరుగైన వైద్యం అందించం వల్ల సురక్షితంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. గురువారం స్థానిక అటవీ శాఖ విశ్రాంతి భవనం చేరుకున్న కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ పాములపాడుమండలం మిట్టకందాల గ్రామంలో మూడు అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని వాటిలో 3 సెంటర్‌కు 13 మంది చిన్నారులు వస్తారన్నారు.

మిగతా 2లో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

## కేంద్ర ప్రభుత్వ పథకాలను
# సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లాను అభివృద్ధిపథంలో ముందుకు తేవాలి
- ఎంపీ బైరెడ్డి శబరి,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



దిశ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి, కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి,జిల్లాపరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మిగతా 2లో

## మాధవరం పోలీస్‌స్టేషన్‌ను
# జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ



స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

## నందీశ్వరుడు పెళ్లి పెద్దగా..చూడముచ్చటగా
# శ్రీశివపార్వతుల కళ్యాణోత్సవం



2లో

శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో పెళ్లి దుస్తుల్లో శ్రీశివపార్వతులు

# వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా..

(మొదటి పేజీ తరువాయి)

ఏ కారణంగా చేత అడ్మిట్ అయ్యారు..? సమయానికి మందులు వేస్తున్నారా..?వైద్యులు సరిగా స్పందిస్తున్నారా..? ఏమైనా సమస్యలున్నాయా అని అడిగారు. ధైర్యంగా ఉండాలని, వైద్యులు బాగా చికిత్స చేస్తారని, త్వరగా కోలుకుంటారని కలెక్టర్ రోగుల బంధువులకు ధైర్యం చెప్పారు. అలాగే జనరల్ ఓపి విభాగాన్ని పరిశీలించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మేల్ ఓపిని పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. అడ్మిట్ అయిన పేషెంట్ కేస్ షీట్ వివరాలు సరిగా రాయాలన్నారు. పేషెంట్లకు సంబంధించిన రిజిస్టర్, రోగ నిర్ధారణ (డయాగ్నోసిస్), ఐపి నెంబర్లు ఎంట్రీలు సరిగా చేయడం లేదన్నారు. ఎంట్రీలు సక్రమంగా చేయాలని ఆర్థో విభాగపు వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో టాయిలెట్ల మరమత్తులు చేయించేందుకు ఎస్టిమేట్లను సిద్ధం చేసి ఫైల్ పంపించాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలో ఉన్న న్యూరాలజీ, యూరాలజీ ఓటీ థియేటర్స్ పనులు డిసెంబరు చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. అలాగే స్క్రాప్ చాలా ఎక్కువగా ఉందని శుభ్రం చేసుకోకుండా ఎందుకిలా పెట్టారని వీటిద్వారా వచ్చే ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉందని నెలలోపు తీసేసి శుభ్రంగా పెట్టాలని వైద్యాధికారులను



వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆదేశించారు. డయాగ్నోస్టిక్ బ్లాక్‌లోని సిటీ స్కాన్ రూమ్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వైద్యుల సమయపాలన, ఎఫ్ఆర్ఎస్‌కు సంబంధించిన వివరాలు, న్యూడయాగ్నోస్టిక్ బ్లాక్‌లో ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల గురించి సంబంధిత అధికారులను ఆరాతీశారు. అనంతరం మెడికల్ కళాశాల విద్యార్థినీల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వారితో ప్రత్యేకంగా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.లక్ష్మీబాయ్, అడ్మినిస్ట్రేటర్ సింధూ సుబ్రమణ్యం, వైద్యులు పాల్గొన్నారు.

# మిట్టకందాల అంగన్వాడీలో ఫుడ్ పాయిజన్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)



అంగన్వాడీ కేంద్రంలో మొత్తం 16 మంది చిన్నారుల్లో ఆ రోజు 12 మంది మాత్రమే హాజరయ్యారని, సాయంత్రం ఇంటికి వెళ్లిన తర్వాత వరుసగా పిల్లలు అస్వస్థతకు గురి కావడంతో చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడి సహాయకురాలు అరుణమ్మను చిన్నారులకు ఏం ఆహారం ఇచ్చారని పిల్లలు అస్వస్థతకు గురైయ్యారని నిలదీశారు.దీంతో భయభ్రాంతులకు గురైన అరుణమ్మ ఐసిడీఎస్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి, సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఖాసింవలి వెంకటరాముడు, వైద్య అధికారులు జిల్లా అదనపు వైద్య అధికారిని శారద, మొహమ్మద్ బేగ్, నాగలక్ష్మి తో గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని చేరుకున్నారు.అస్వస్థతకు గురైన చిన్నారులను వారి తల్లిదండ్రులు నలుగురిని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి, ముగ్గురిని వామిక ప్రైవేట్ ఆసుపత్రికి, మరొకరిని నందికొట్కూరు అనసూర్య హాస్పిటల్‌కు తరలించారు. పిల్లలకు వాంతులు, కొందరికి విరేచనాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్నారని వైద్య అధికారులు తెలిపారు. చిన్నారులకు ఇచ్చిన పాల ప్యాకెట్లను గుడ్లను పరీక్షించడానికి ల్యాబ్ తరలించామని తెలిపారు. అనంతరం పిడి లీలావతి ఆత్మకూరు ఆసుపత్రులను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిట్ట కందల గ్రామంలో , అంగన్వాడి కేంద్రంలోతహసిల్దార్ సుభద్రమ్మ,ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై సురేష్ బాబు, వివరాలు సేకరించారు.ఘటనపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు. పిల్లలకు అందించిన పాలు, గుడ్లు, ఆహార


అంగన్‌వాడీ సెంటర్ పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

పదార్థాల నమూనాలను ల్యాబ్‌కు పంపి మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఐసిడీఎస్ అధికారులు తెలిపారు.

**సంఘటనాస్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ :** విషయం తెలుసుకున్న రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ ,పిడి లీలావతి, ఆత్మకూరు ఆర్డిఓ నాగలక్ష్మి గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో మిట్ట కందల గ్రామంలోని సంఘటన జరిగిన అంగన్వాడి కేంద్రానికి చేరుకొని పరిసరాలను, పిల్లలకు వడ్డించే పాత్రలను, పరిశీలించారు అనంతరం అంగన్వాడి టీచర్ ఆయాలను వివరాలను అడిగి తెలుసుకు న్నారు.అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో అంగన్వాడి కేంద్రంలోనే మాట్లాడారు చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని జరిగిన సంఘటన పై ఆరా తీస్తామని హామీ ఇచ్చారు.

# పిల్లలంతా సురక్షితంగానే ఉన్నారు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి రోజు 3.30 గంటల సమయంలో ప్రతి రోజు చిన్నారులకు 100 ఎంఎల్ పాలు ఇవ్వడం జరుగుతుందని, అదే రోజు సాయంత్రం నుంచి చిన్నారులకు వాంతులు , మోషన్స్ కావడంతో విద్యార్థులను హుటా హుటిన ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పిల్లలంతా సురక్షితంగానే ఉన్నారని, డిశ్చార్జి చేసి ఇంటికి పంపించడం జరిగిందన్నారు. అయితే సంఘటనపై అన్ని కోణాల్లో విచారించడం జరుగుతుందన్నారు. ఆహార కలుషితమా, లేక నీటి కలుషతమా లేక అంగన్‌వాడీ కేంద్రంలో అందించిన ఆహారం వల్ల జరిగిందా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నామని అన్నారు. ఇంకా కొన్ని రిపోర్టులు రావాల్సి ఉందని వచ్చిన తర్వాత సంఘటనకు గల కారణాలు వెల్లడిస్తామని తెలిపారు .కలెక్టర్ వెంట ఆర్డిఓ నాగజ్యోతి, తహశీల్దార్ రత్నరాధిక ఉన్నారు.

# మాధవరం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** మాధవనం పోలీస్‌స్టేషన్‌ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటేల్ గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నింధితుల అరెస్టు, కేసుల ధర్యాప్తులు, వాటి పురోగతిపై కేసుల ఫైళ్లను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి ఆరా తీశారు. డ్రంకన్‌అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదు చేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో జిల్లా ఎస్పీతోపాటు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సిఐ రామాంజులు, మాధవరం ఎస్.ఐ విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న జిల్లా ఎస్పీ

**సమస్యలను త్వరగా పరిష్కరించాలి– జిల్లా ఎస్పీ :** మంత్రాలయం, మేజర్ న్యూస్ : పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్ పేర్కొన్నారు. గురువారం మంత్రాలయం సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు, వాటి స్థితిగతులు, నింధితుల అరెస్టు, కేసుల ధర్యాప్తులు, కేసుల ఫైళ్లను, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.సైబర్ నేరాలపై, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# ఐవిఆర్‌ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఐవిఆర్‌ఎస్ కాల్స్ గురించి ప్రజలకు ఎంపిడిఓ నాగ అనసూయ అవగాహన కల్పించారు. గురువారం మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో ఉన్న ఒకటవ, రెండవ సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా బయోమెట్రిక్ అటెండెన్స్ పిఆర్ వన్ అండ్ ఆఫ్ ఐవిఆర్ కాల్స్ హౌసింగ్ తదితర అంశాలపై సచివాలయ సిబ్బందితో చర్చించారు. అనంతరం చెత్త సేకరణపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



చెత్త సేకరణను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఈసందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడంతో వందలకోట్లు వెనక్కి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయి సక్రమంగా సద్వినియోగం చేసుకుని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నంద్యాల జిల్లాను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని ఏఏ శాఖలకు ఏమేమి నిధులు అవసరమో అందుకు సంబంధించిన నివేదిక తయారు చేసి తమకు పంపాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన 60శాతం వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు నష్టం లేకుండా లాభం చేకూరే విధంగా పనులు చేస్తూ రైతులను ప్రోత్సహించాలన్నారు. కొన్ని చోట్ల జాతీయ రహదారులు మరమ్మతులకు గురై వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కరించేందుకు నేషనల్ హైవే అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం 10,600 సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా భూసాంద్రత ఎంతమేరకు ఉందో అని తెలుసుకోవడానికి ఉన్న భూసార పరీక్షలు కేంద్రాలకు సంబంధించి జిల్లాలో 56మినీ ల్యాబ్స్, 2 స్టాటిక్‌ల్యాబ్స్ ఉన్నాయని కాని జిల్లాలో కేవలం ఒక్క భూసార పరీక్ష కేంద్రం మాత్రమే వినియోగం ఉందన్నారు. ఆత్మకు సంబంధించిన నగదును కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని జిల్లా వ్యవసాయాధికారిని ఎంపీ ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి బ్రూసెల్లోసిస్ వ్యాక్సినేషన్‌ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లాలో 5.20లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కోసం ఈకేవైసీ చేయడం జరిగిందని కాని కేవలం రూ.37వేలు మాత్రమే ఫిజికల్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందని పెండింగ్ ఉన్న కార్డులు త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 230 విలేజ్‌హెల్త్ క్లినిక్స్ బాడుగ భవనాల్లో ఉన్నాయని ముఖ్యంగా నందికొట్కూరు మండలం, కడుమూరు గ్రామంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ సరిగ్గా లేకపోవడం వల్ల ఎంపీ ల్యాండ్స్ కింద ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తపథకాల అమలును పటిష్టంగా చేపట్టి నిర్ణీతకాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. అలా చేయకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ మంజూరు చేసిన నిధులు వెనక్కి పోయే అవకాశం ఉందన్నారు. జిల్లాలో రైతులు భూసార పరీక్షలు చేయించుకునే విధంగా వారికి అవగాహన కల్పించి వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకుని ఎలాంటి పంటలు వేసుకోవాలన్న అంశాలపై రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అనేది ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక సాయం జరుగుతుందన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్‌లో పంట బీమా పండించే పంటలకు తప్పనిసరిగా పంట బీమా కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జలకనూరు రిజర్వాయర్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ కనెక్షన్ల ద్వారా నీటిని తీసుకుంటున్నారని అలాంటి కనెక్షన్లు ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్‌ఈని కలెక్టర్ ఆదేశించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ 340సికు సంబంధించిన పనులు నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా అండర్ పాత్ నిర్మాణాలు చాలా దూరంగా వేయడం ద్వారా గ్రామస్తులు రోడ్డు దాటడానికి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. శ్రీశైలానికి వెళ్లడానికి సింగిల్ రోడ్డు మార్గం ఉండడం వల్ల అక్కడికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుందని అలా కాకుండా జల్‌మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ ద్వారా సంగమేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు బోటుమార్గం ఏర్పాటు చేయాలన్నారు.

# బ్రాహ్మణ కుటుంబాల సమస్యల పరిష్కారమే చైతన్య వేదిక లక్ష్యం



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రములో వున్న బ్రాహ్మణ కుటుంబాల సమస్యలు ను ప్రభుత్వ దృష్టికి తీసుకోనిపోయి వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే చైతన్య వేదిక లక్ష్యం అని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు పీవీయెస్ వి.ప్రసాదరావు, సూగురు రఘునాథరావులు,బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావులు తెలిపారు. ఆళ్లగడ్డ లో విలేకరుల తో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికలు లో తెలుగుదేశం గెలుపు కోసం రాష్ట్రంలో కృషి చేసిన నాయకులుతో బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకుడు డొక్కా జగన్నాధం బాబు సిరిపురం శ్రీధర్ శర్మలు 2014నవంబర్ 20వ తేదీన గుంటూరులో సమావేశం ఏర్పాటు చేసారని నేటికీ పుష్కర కాలం అయిందని నేటి వరకు బ్రాహ్మణ సమస్య లు ధ్యేయం గా తెలుగుదేశం గెలుపే లక్ష్యం గా బ్రాహ్మణ చైతన్య వేదిక పని చేస్తూ వున్నదని అన్నారు. 2014డిసెంబట్ 5వతేదీన సమావేశం తర్వాత కార్పొరేషన్ ఏర్పాటు పై వేదిక సీనియర్ నాయకులు నాగబాబు శ్రీధర్ తదితరులు ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారని తెలిపారు. ఆ తర్వాత కార్పొరేషన్ ఏర్పాటు విధి విధానాలు ప్రకటించిన తర్వాత కార్పొరేషన్ ప్రాధాన్యత బ్రాహ్మణ కుటుంబాలు కు ఏ విధంగా ఉపయోగ పడుతుందనే విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య వేదిక ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2019-24 మధ్య కార్పొరేషన్ నిర్వీర్యం అయిందని అయిన రాష్ట్రం లో బ్రాహ్మణ సమస్యలపై పత్రికపోరాటం చేసిన సంఘం చైతన్య వేదిక అన్నారు. 2024ఎన్నికలు తర్వాత కూటమి ప్రభుత్వం అధికారం లోకివచ్చిన తర్వాత కార్పొరేషన్ పూర్తి ఏర్పాటు చేసారని ఇప్పుడు బ్రాహ్మణ సమస్యలను పరిష్కరించడానికి కార్పొరేషన్ పూర్తి స్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమైన సమస్య లు ఉంటే ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకొని పోయే బాధ్యత కార్పొరేషన్ పాలకమండలి దే నని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సామజిక పెన్షన్ తల్లికి వందనం స్త్రీ శక్తి పథకం అమలు ప్రశంస నీయం అని అన్నారు. ఆర్థికం గా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న కూటమి ప్రభుత్వం కు బ్రాహ్మణులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బ్రాహ్మణ కుటుంబాలకు ప్రస్తుత ప్రభుత్వం లోనే మేలు జరుగుతుందని వారు తెలిపారు.

# అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌కు కనీస వేతనం ఇవ్వాలి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాలలో పని చేస్తున్న అంగన్‌వాడి వర్కర్లు, మినీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషయన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ గత వైయస్ఆర్‌సిపి ప్రభుత్వంలో కొన్ని సమస్యలను మాత్రమే పరిష్కరించాలని 2024 జులై నెలలో వేతనాల పెంపు సమస్యను పరిష్కరిస్తామని హామిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వేతనాలు పెంపు మిగతా సమస్యలన్నీ పరిష్కరిస్తామని సమ్మె సందర్భంలో టెంట్ల దగ్గరకు గ్రామ నాయకులు వచ్చి చెప్పారన్నారు. అప్పటి నుండి నేటి వరకు రాష్ట్ర మంత్రులను, అధికారులను కలిసినా కూడా నేటి వరకు అంగన్‌వాడిలకు వేతనాల పెంపునకు నోచుకోలేదన్నారు. ప్రతిరోజు వివిధ రకాల యాప్‌లతో పనిభారాన్ని పెంచుతున్నారన్నారు. వచ్చే నెల డిసెంబర్ 12వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు మూడు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపడుతామన్నారు. కావున తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంగన్‌వాడి వర్కర్లకు, హెల్పర్ల, మినీ వర్కర్లకు తక్షణమే రూ.26వేలు వేతనాన్ని పెంచాలన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న జె.లలితమ్మ

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గంగన్న అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గ్రంథాలయ అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్‌గంగన్న విద్యార్థులకు గత రెండు రోజులుగా వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంగన్న మాట్లాడుతూ గ్రంథాలయాలు అనేవి యువత జీవితంలో ఎంతో ముఖ్యమైన దిశగా నిలుస్తాయన్నారు. అందువల్ల గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు గాయత్రి, విజయలక్ష్మి, నాగ మస్తాన్, కాశీ విశ్వనాథ్, ప్రహ్లాదుడు, డా జయచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవాలి

**- ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు**
**- బిజెపి తాలుకా ఇంఛార్జీ వెంకటరాముడు**

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవాలని బిజెపి తాలుక ఇంచార్జ్ వెంకటరాముడు, కెడిసిసి మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర, ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ రాఘవేంద్రలు పేర్కొన్నారు. గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి విశ్వనాథ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాల ద్వారానే విజ్ఞానాన్ని తమ జ్ఞానాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యచాలా శక్తివంతమైందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లోభాగంగా, వివిధ క్రీడలు వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి మూర్తి, ఉపాధ్యాయులు గోరంట్లయ్య, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనులను పరిశీలించిన నాబార్డ్ అధికారి

**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల మండలంలోని చేనకపల్లి పొలిమేరలో జరిగిన వాటర్ షెడ్ పనులను గురువారం నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ కేఆర్ కార్తీక్ దొరై ప్రశీలించారు. అనంతరం గని గ్రామంలో రైతులతో మరియు కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ కె.ఆర్ కార్తీక్ దొరై మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పొలాల నందు చేపట్టిన చెక్ డాం పనులను పూర్తి చేయాలన్నారు. చెక్ డాం వద్ద చేపట్టిన రాతి కట్టడాల పనులను పరిశీలించారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు పండ్ల తోటల పెంపకం పై నిర్లక్ష్యం వహించకుండా శ్రద్ధగా పండ్ల తోటలపై శుద్ధ వహించాలన్నారు. జీవన పదుల భాగంగా నిరుపేదలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవయుత్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్ నరసింహులు, ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీనారాయణ, ఇంజనీర్ హరిబాబు, వ్యవసాయ సమన్వయకర్త సత్యవర్ధన్, మరియు రైతులు రంగస్వామి దేవస్థానం చైర్మన్ రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**మేజర్ న్యూస్ - చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలో 58వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక భారతి విద్యా మందిరంలోని విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన,వకృత్వపు పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి రామచంద్రుడు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో కాంతారావు,నాగేంద్ర,లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



బహుమతులతో విద్యార్థులు

# ఘనంగా బాబులాల్ జన్మదిన వేడుకలు



దుప్పట్లు,ఆహార పొట్లాలను అందజేస్తున్న వైసీపీ నాయకులు

**మేజర్ న్యూస్ - చాగలమర్రి :** చాగలమర్రి పట్టణానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు షేక్ బాబులాల్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నగళ్ళపాడు అనాథ వృద్ధాశ్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షుడు ఖాధర్‌బాష,యువజన విభాగం అధ్యక్షుడు పెయింటర్ షరీఫ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు,ఆహార పొట్లాలను అందజేసారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెయింటర్ రఫి,పప్పీ గౌస్,బ్రాందీన్, అబ్దుల్లా, అమీర్,మంజు,బ్రహ్మయ్య,జిలేబి భాష తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎడిఫై స్కూల్ విద్యార్థి రుద్ర తేజ

**కర్నూలు, మేజర్‌న్యూస్ః** నగరంలోని ఎడిఫై ఆంగ్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రుద్ర తేజ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ సెలక్షన్స్‌లో మెరుగైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ డేవిడ్ తెలిపారు. గురువారం విద్యార్థి రుద్రతేజతో పాటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కాసీంను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్‌బాల్ పోటీలలో మెరుగైన ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయిలో కూడా పాల్గొనేలా కృషి చేయాలన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రుద్రతేజను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డేవిడ్

# కుష్ఠు వ్యాధి నిర్మూళనకు కృషి చేద్దాం..వైద్య సిబ్బంది

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** కుష్టువ్యాధి నిర్మూళనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రాఘవేంద్రగౌడ్, పర్యవేక్షకుడు మనోహర్‌రెడ్డిలు అన్నారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం ప్యాపిలి 4వ సచివాలయం పరిధిలో కుష్టువ్యాధి గుర్తింపు సర్వేను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటిని సందర్శించి చర్మవ్యాధులు, శరీరంపైన స్పర్శలేని, రాగిరంగులో ఉండే మచ్చలు, బొడపలు, కాళ్ళు, చేతులకు తిమ్మిర్లు, మానని పుండ్లు ఉంటే గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేశారు. ప్రాథమిక స్థాయిలో గుర్తించి నిర్ధారణ అయితే పిబీకి 6నెలలు, ఎంబీకి 12 నెలలు, బహుల ఔషధ చికిత్స తీసుకుంటే కుష్టువ్యాధి పూర్తిగా నయమౌతుందన్నారు. కుష్టువ్యాధి లేని సమాజాన్ని చూడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్‌సిడి సర్వేను కూడా పరిశీలించి ప్రతిరోజు 15 గృహాలను నాణ్యతతో కూడిన సర్వే చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎచ్‌పి మల్లేశ్వరమ్మ, ఏఎన్‌ఎం శోభా, ఆశవర్కర్ రామలక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సంజామలమేజర్‌న్యూస్ః** 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సంజామల గ్రంథాలయ అధికారి జి. బాలతిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ హుసేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవంబరు 14 నుండి 19 వరకు విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితియ, తృతియ బహుమతులను అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ హుసేన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాల్సిందిగా విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు పరమేశ్వర రెడ్డి, పి.ఈ.టిబాషా, గిద్దలూరు గ్రంథాలయనిర్వాహకులుటి.మద్దిలేటి, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన రిడ్జ్ విద్యార్థులు


బాస్కెట్‌బాల్ క్రీడాకారులతో రిడ్జ్ పాఠశాల సిఈఓ తదితరులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** లక్ష్మీపురం గ్రామ సమీపంలోని రిడ్జ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో ఔట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో పి జీవన్, డి రషీద, సి సిరిధాత్రిలు అండర్-17విభాగంలో పాల్గొని రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల సిఈఓ గోపినాథ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21, 23వ తేదీల్లో నూజివీడు, ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభకు కారకులైన బాస్కెట్‌బాల్ కోచ్ షబ్బీర్ అలీని పాఠశాల యాజమాన్యం వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఈఓ సౌమ్య గోపినాథ్, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్ కమల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## "దిశ" కమిటీ సభ్యుల నియామకం



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పరిశీలన కమిటీ(దిశ) సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. నలుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. కమిటీలో ఎస్ విశ్వనాథ్‌రెడ్డి, కె దేవశంకర్, జి సురేంద్రనాథ్, కె రాధలు ఉంటారని ఆదేశాల్లో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ పరిశీలన చేస్తూ ప్రభుత్వానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వనుంది.

## ఘనంగా శ్రీద్రోణపురి వీరాంజనేయస్వామి రథోత్సవం


కోట్ల రాఘవేంద్రారెడ్డిని సత్కరించిన ఆలయ నిర్వహకులు

**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాతపేట ప్రాంతంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ద్రోణపురి వీరాంజనేయస్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం కోట్ల రాఘవేంద్రారెడ్డిని ఆలయ నిర్వహకులు పూలమాల, శాలువాతో సత్కరించారు.

## బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రేరీ వీక్

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు లైబ్రెరి వీక్‌ను విజయవంతంగా నిర్వహించారు. ప్రతిరోజు వివిధ కార్యక్రమాలలో విద్యార్థులతో పుస్తక పఠన అలవాటు గ్రంథాలయ వినియోగంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ ఇంచార్జిగా పని చేస్తున్న నాగ తిమ్మయ్య స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, ఎస్.ఎ రైటింగ్, బుక్ రివ్యూ వంటి పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ గ్రంథాలయం అనేది పుస్తకాల నిలువ గది మాత్రమే కాదు మన ఆలోచనలను మలిచే జ్ఞానదీపమని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎస్. బడేసాహేబ్, డాక్టర్ ఉమామహేశ్వర రెడ్డి, డాక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీమతి కౌసల్యాదేవి, రవికుమార్, రామన్న, ఆంజనేయులు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.


పుస్తక ప్రదర్శన దృశ్యం

## ఉమామహేశ్వరులను దర్శించుకున్న ఎమ్మెల్సీ అనురాధ


యాగంటిలో ఎమ్మెల్సి అనురాధ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** గురువారంనాడు యాగంటి ఉమామహేశ్వర స్వామి వారిని టీడీపీ ఎమ్మెల్సి శ్రీమతి కంచుమర్తి అనురాధ దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలు, అభిషేకము నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ.ఒపాండురంగారెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన దొర్నిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 7వ తేదీన, 18వ తేదీన బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీలు నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ పి.జి కాలేజ్ గ్రౌండ్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్.డి.ఎఫ్ అండర్ - 14 , అండర్ -17 బాల బాలికల పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు కడప జిల్లాలోని పులివేందులలో అండర్ - 14 విభాగం, పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ నెల 22 నుండి 24 వరకు పులివేందులలో, డిసెంబరు 2 నుండి 4 వరకు అండర్ - 17 విభాగం పశ్చిమ గోదావరి జిల్లాలో జరుగుతాయని ఆమె తెలిపారు. బేస్‌బాల్ పోటీలు ఈ నెల 30 నుండి డిసెంబరు 2వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలోని పలమనేరులో అండర్ - 14 విభాగంలో జరుగుతాయని అండర్ - 17 బేస్‌బాల్ పోటీలలో నంద్యాల జిల్లా కేంద్రంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ అహోబిలంలలో 27 నుండి 29 వరకు జరుగుతాయని ఆమె తెలిపారు. సాఫ్ట్‌బాల్ అండర్ - 14 విభాగంలో ఉష , శ్రీకంఠాచారి, అండర్ - 17 విభాగంలో చిట్టికళ అలాగే బేస్‌బాల్ అండర్ - 14 విభాగంలో ఫరూక్ హుసేన్, జుబేదా, అండర్ - 17 విభాగంలో మహమ్మద్ అఫ్రిది, కుసుమాబి, క్రీడా పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యేందుకు తీర్చిదిద్దిన పి.డి దేవేంద్రను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో హెచ్.ఎం చెన్నకేశ్వరీ, ఉపాధ్యాయులు మౌలాలి, చెన్నయ్య, రవిప్రకాష్ , యాసిన్‌బాబు, విశ్వనాథ రెడ్డి, మధు, కవిత, లలిత, శ్యామల , చంద్రశేఖరయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు


ముగింపు వారోత్సవాల్లో విద్యార్థులతో ఎం.ఈ.ఒ శ్రీధర్‌రావు

**అవుకుమేజర్,న్యూస్:** 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా అవుకు గ్రంథాలయ ఇంచార్జి పి.రామదాసు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బాలికలఉన్నత పాఠశాల మరియు పట్టణ బాలుర ఉత్సత పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, మ్యాజికల్ ఛైర్స్, పరుగు పందెము మరియు వ్యాసరచణ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కె. శ్రీధర్‌రావు పట్టణ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. మల్లీశ్వరీ, పట్టణ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్. సుబ్బయ్య హాజరయ్యారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితియ, తృతియ బహుమతులను శ్రీధర్‌రావు చేతులమీదుగా బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రత్యూష, విజయ కుమారి, పుష్పావతి, బాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సి.బెలగల్,మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండలంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగించారు. 58వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈనెల14నుండి 20 వరకు మండల గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకుడు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించి రోజు షెడ్యూల్ ప్రకారం మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు,యువతకు, మేధావులకు గ్రంథాలయ విశిష్టతను తెలియపరిచేలా పుస్తక పఠనం, గ్రంథాలయ ఉద్యమకారులు జీవిత పాఠాలు,స్వాతంత్ర సమరయోధుల పోరాటాల ఫలితంపై ప్రసంగాలు, స్వాతంత్ర ఉద్యమం పై విద్యార్థుల మధ్య


వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు

వివిధ పోటీలు,వ్యాసరచన,క్రీడలు నిర్వహించి మహిళ సాధికారత పై చర్చ వంటి అంశాలపై కార్యక్రమాలు నిర్వహించి చివరిరోజు అక్షరాస్యత దినోత్సవం,డిజిటల్ లైబ్రరీ వినియోగం,స్వీయ పఠనం కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పరుగుపందెం,చైర్ ఆట,గ్రంథాలయ నిర్వహణ పుస్తక పఠనం వంటి పోటీలు నిర్వహించి,ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలయ్య, జెడ్పీ పాఠశాల హెడ్ మాస్టర్ నాగలక్ష్మి, స్పెషల్ స్కూలు హెడ్ మాస్టర్ టీ. యుగంధర్‌ల ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.ప్రధానోపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసిన అధికారులకు,విద్యార్థిని విద్యార్థులకు, యువతకు,మేధావులకు, ప్రజా ప్రతినిధులకు,ప్రజలకు గ్రంథాలయ నిర్వాహకుడు వెంకటరమణ ధన్యవాదములు తెలిపారు.

## హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపి సాగునీరు అందించాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపి పంట కాల్వల ద్వారా సాగు, తాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తేరు బజార్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ కార్యదర్శి చక్రాల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, ఈ నియోజకవర్గం నుండి గెలుపొందిన ప్రజాప్రతినిధులు, మంత్రులు, డిప్యూటీ ముఖ్యమంత్రులు అయినప్పటికీ ఈ ప్రాంతం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకపోవడం బాధకరమన్నారు. హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపి పంట కాల్వలను తవ్వడం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగానికి ఎంతో ఉపయోగపడేదని, ఆ మాత్రం పనికూడ చేయలేని చేతగాని ప్రజాప్రతినిదులు గెలవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని ఆయన విమర్శించారు. పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద్‌బాబు మాట్లాడుతూ, ఈ ప్రాంతం నుండి ప్రజలు ఉపాధి లేక వేలాదిమంది వలసలు నివారణ కోసం ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓకు వారు వినతిపత్రాన్ని అందజేశారు. సీపీఎం నాయకులు రంగారెడ్డి, దస్తగిరి, గోపాలు, రవిచంద్ర, తుగ్గలి మండల నాయకులు శ్రీరాములు, కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవనకొండ సూరి, బజారి, మద్దికెర నాయ కులు రాముడు, పిఎన్ఎం నాయకులు పెద్ద కాశన్న, రమేష్, రైతు సంఘం నాయకులు హోసూరు గంగన్న, రాజశేఖర్, డివైఎఫ్ఐ నాయకులు దుగ్గెన్న, వ్యవసాయ ఆర్థిక సంఘం నాయకులు బుజులు, శికామణి, నరసన్న, చక్రాల నారాయణ, కోతిరాల నగేష్, దూదేకొండ కాశీం, పుచ్చకాయల మడ, కాశీనాథ్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



# ఇండియన్ పాలిటి

# భారతరాజ్యాంగ ప్రవేశిక

## భారత రాజ్యాంగం - ఆధారాలు

**భారత రాజ్యాంగ ప్రవేశిక :** భారత రాజ్యాంగం రాజ్యాంగ ప్రవేశికతో ప్రారంభ మవుతుంది .

- 1946 డిసెంబర్ 13న నెహ్రూ ప్రవేశపెట్టిన 'రాజ్యాంగ లక్ష్యాలు - ఆశయాల' తీర్మానానికి ప్రాతిపదిక గా చెప్పవచ్చు .
- ఆశయాల తీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్తు 1947 జనవరి 22 వ తేదిన ఏకగ్రీవంగా ఆమోదించింది . ఈ రాజ్యాంగ ప్రవేశిక భావనను - అమెరికా నుండి గ్రహించారు.
- రాజ్యాంగ ప్రవేశికను రూపొందించడంలో - ఫ్రెంచి విప్లవం (1789) నుండి స్వేచ్ఛ - సమానత్వం-సౌభ్రాతృత్వం, రష్యా విప్లవం (1917) నుండి సాంఘిక, ఆర్థిక , రాజకీయ న్యాయము అనే అంశాల ద్వారా ప్రేరణ పొంది రూపొందించాము .
- ప్రవేశిక భారత ప్రజలమైన మేము అనే పదం ద్వారా ప్రారంభం అవుతుంది. దీనినే పీఠిక, అవతారిక 'preamble' అని కూడా అంటారు .
- ప్రవేశిక భారత దేశాన్ని " సర్వసత్తాక , సామ్యవాద, లౌకిక ,ప్రజాస్వామ్య గణతంత్ర," రాజ్యంగ పేర్కొంది.
- 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశిక లో సామ్యవాద, లౌకిక మరియు సమగ్రత అనే పదాలను చేర్చారు .

1. **సర్వసత్తాక / సార్వభౌమ రాజ్యం :** భారత దేశం బాహ్యంగాను, అంతరంగికంగాను తిరుగులేని అధికారంను కలిగి ఉంది. మన దేశం సర్వ స్వతంత్ర మైనది, ఎలాంటి విదేశీ జోక్యానికి గురికాదు, విదేశీ జోక్యాన్ని సహించదు.
2. **సామ్యవాద రాజ్యం :** ఈ పదాన్ని సోవియట్ యునియన్ నుండి స్వీకరించారు. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో పొందు పరిచారు. సామ్యవాదం అంటే సమసమాజ స్థాపన , ప్రజల మధ్యన ఆర్థిక అంతరాలను తొలగించి ఆర్థిక న్యాయాన్ని ,సమానత్వాన్ని సాధించడం.
3. **లౌకిక తత్త్వం :** 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో పొందుపరిచారు. లౌకిక రాజ్యం అనగా 'మతప్రమేయం లేని రాజ్యం'. మత విషయంలో పౌరులకు స్వేచ్ఛ ఉంటుంది. మన రాజ్యానికి అధికారిక మతం అంటూ ఉండదు. అన్ని మతాలు సమానమే. SR బొమ్మై VS యునియన్ ఆఫ్ ఇండియా కేసులో (1994 ) లో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ లౌకిక తత్త్వం భారత రాజ్యంగా ప్రవేశిక మౌలిక లక్షణంగా పేర్కొంది.
4. **ప్రజాస్వామ్య రాజ్యం :** ప్రజాస్వామ్య రాజ్యం అనగా "ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల వలన ఏర్పడిన ప్రభుత్వం అని అర్థం. ఇందులో ప్రజలే పాలకులు , ప్రజలే పాలితులు.

- అమెరికా మాజీ అధ్యక్షుడు - అబ్రహం లింకన్ ' By the people , for the people , of the people' అని నిర్వచించాడు.
- నిర్ణీత వయస్సు కలిగిన వారు ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకొంటారు .

5. **గణతంత్ర రాజ్యం :** గణం అంటే ప్రజలు. తంత్రం అంటే పాలన అని అర్థం. గణతంత్ర రాజ్యం అనగా సర్వోన్నత అధికారం ప్రజలయందు కాని, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధుల యందు గాని ఉన్న రాజ్యాంగం. భారత దేశం రిపబ్లిక్ విధానము ను ఫ్రాన్స్ దేశం నుండి గ్రహించింది. 1950 జనవరి 26న మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించింది. భారత రాష్ట్రపతి ప్రజల చేత పరోక్షంగా నిర్ణీత కాలానికి ఎన్నికవుతారు.

### ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. భారత రాజ్యాంగ ప్రవేశిక భావనను అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించాము.

II. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సార్వభౌమ అనే పదాన్ని ప్రవేశికలో చేర్చారు.

III. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఉన్న సామ్యవాద భావన సోవియట్ యూనియన్ నుండి వచ్చింది.

A. కేవలం I మరియు II

B. కేవలం I మరియు III

C. కేవలం II మరియు III

D. I, IIమరియు III

Ans: B

( II తప్పు సార్వభౌమ అనే పదం ప్రారంభం నుంచే ఉంది. 1976 సవరణలో సామ్యవాద, లౌకిక, సమగ్రత పదాలు చేర్చారు)

**2. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశికలో పేర్కొన్న "లౌకిక" భావన మత నిరపేక్షతకు సంకేతం.

II. లౌకికత భారత రాజ్యాంగంలోని ప్రాథమిక లక్షణం కాదు.

III. SR బొమ్మై కేసులో సుప్రీంకోర్టు లౌకికతను ప్రాథమిక లక్షణంగా పేర్కొంది.

A) కేవలం I మరియు III

B) కేవలం II మాత్రమే

C) కేవలం I మరియు II

D) పైవన్నీ సరైనవే

Ans: A

( II తప్పు - లౌకికత మౌలిక లక్షణమే)

**3. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. గణతంత్రం అంటే ప్రజలచే ఎన్నుకోబడే పాలక వ్యవస్థ.

II. భారత్ 1949 నవంబర్ 26న గణతంత్ర దేశంగా ప్రకటించబడింది.

III. గణతంత్ర భావనను ఫ్రాన్స్ దేశం నుండి




స్వీకరించారు.

A) కేవలం I మరియు III

B) కేవలం II మరియు III

C) కేవలం I మాత్రమే

D) I, II, III అన్నీ సరైనవి

Ans: A

( II తప్పు - భారతదేశం 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా అవతరించింది)

**4. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశికలో పేర్కొన్న ప్రజాస్వామ్యం భావనకు అబ్రహాం లింకన్ నిర్వచనం ప్రాముఖ్యమైనది.

II. ప్రజాస్వామ్యం అనేది ప్రజలచే, ప్రజల కోసం, ప్రజలకోసమే ఉండే పాలన.

III. ప్రజాస్వామ్య రాజ్యంలో రాష్ట్రపతి వారసత్వాధికారిగా నియమించబడతారు.

A) కేవలం I మరియు II

B) కేవలం II మరియు III

C) కేవలం I మరియు III

D) I, II, III అన్నీ సరైనవి

Ans: A

( III తప్పు - ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల చేత ఎన్నుకోబడుతుంది, వారసత్వ పద్ధతి కాదు)

**5. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశిక పీఠిక అనే పదానికి సమానార్థకం.

II.ప్రవేశికన్యాయదృష్ట్యా రాజ్యాంగంలో భాగం కాదు.

III. 1976 సవరణ ద్వారా లౌకిక అనే పదాన్ని చేర్చారు.

A) I మరియు III

B) II మరియు III

C) కేవలం II

D) I, II, III అన్నీ సరైనవి

Ans: A

( II తప్పు - ప్రవేశిక రాజ్యాంగ భాగమే, సుప్రీం కోర్టు తీర్పుల ద్వారా ఇది స్పష్టమైంది)

**6. కింది వాటిలో సరికాని జత ఏది?**

A) ఫ్రాన్స్ - గణతంత్ర విధానం

B) జర్మనీ - అత్యవసర పరిస్థితులు

C) కెనడా - లిఖిత రాజ్యాంగం

D) USSR - సామ్యవాద భావన

Ans: C

కెనడాలో లిఖిత రాజ్యాంగం ఉన్నా భారత రాజ్యాంగంలోని లిఖిత రూపం అమెరికా నుండి తీసుకోబడింది .

**7. కింది జతలలో తప్పు ఏది?**

A) ఆస్ట్రేలియా - ఉభయ సభల సంయుక్త సమావేశం

B) అమెరికా - రాష్ట్రపతి తొలగింపు తీర్మానం

C) బ్రిటన్ - ద్విసభా వ్యవస్థ

D) కెనడా - న్యాయ సమీక్ష

Ans: D న్యాయ సమీక్ష అమెరికా నుండి తీసుకోబడింది

**8. ఈ క్రింది వాటిలో సరయైనవి ఏవి ?**

I. 356వ ఆర్టికల్ భావన భారత ప్రభుత్వం చట్టం 1935 నుంచే వచ్చింది.

II. ఉమ్మడి జాబితా మరియు సహకార సమాఖ్య భావనలను కెనడా నుంచి తీసుకున్నారు.

III. ఫెడరల్ కోర్టు స్థాపన బ్రిటన్ రాజ్యాంగం ఆధారంగా జరిగింది.

IV. గవర్నర్ విచక్షణ అధికారాలు 1935 చట్టం నుంచే పొందినవి.

A) I, IV B) I, II

C) I, III, IV

D) I, IV మాత్రమే

ANS : A

(II ఉమ్మడి జాబితా మరియు సహకార సమాఖ్య భావనలను ఆస్ట్రేలియా నుంచి; III - ఫెడరల్ కోర్టు స్థాపన 1935 చట్టం నుంచి తీసుకున్నారు )

**9. ఈ క్రింది వాటిలో సరయైనవి ఏవి ?**

I. ప్రాథమిక హక్కులు అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు

II. రాజ్యాంగ సవరణ ప్రక్రియ (ఆర్టికల్ 368) స్విట్జర్లాండ్ నుంచి తీసుకున్నది.

III. స్వతంత్ర న్యాయ వ్యవస్థ భావన అమెరికా నుంచి తీసుకున్నారు.

IV. రాజ్యాంగ అధికృత భావన USSR నుంచి తీసుకున్నారు.

A) I, III B) I, II, III

C) I, III, IV D) I మాత్రమే

ANS : A

(II-రాజ్యాంగ సవరణ ప్రక్రియ (ఆర్టికల్ 368) దక్షిణాఫ్రికా నుంచి రాజ్యాంగ అధికృత భావన అమెరికా నుంచి తీసుకున్నారు )



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

### భారత రాజ్యాంగం ఆధారాలు - వివిధ దేశాల నుంచి గ్రహించిన అంశాలు

- **1935 భారత ప్రభుత్వం** : కేంద్ర రాష్ట్ర సంబంధాలు , గవర్నర్ విచక్షణ అధికారాలు,ఫెడరల్ కోర్టు, పబ్లిక్ సర్వీస్ కమిషన్స్, సమాఖ్య వ్యవస్థ, రాష్ట్రపతి పాలన - 356 నిబంధన,
- **బ్రిటన్ రాజ్యాంగం :** పార్లమెంటరీ ప్రభుత్వం, ద్విసభ పద్ధతి, సమన్యాయ పాలన, శాసన నిర్మాణ ప్రక్రియ, స్పీకర్, డిప్యూటి స్పీకర్, CAG, అటార్నీ జనరల్, ఏక పౌరసత్వం, రిట్లు జారీచేసే విధానం , శాసన సభల సభ్యుల హక్కులు.
- **అమెరికా రాజ్యాంగం :** ప్రాథమిక హక్కులు, లిఖిత రాజ్యాంగం, న్యాయ సమీక్ష, ప్రవేశిక, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థ, ఉపరాష్ట్రపతి పదవి రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానం, రాజ్యంగ సవరణ బిల్లుకు రాష్ట్రాల ఆమోదం, రాజ్యాంగ ఆధిక్యత.
- **ఐర్లాండ్ రాజ్యాంగం:** ఆదేశిక సూత్రాలు, రాష్ట్రపతిని ఎన్నుకునే నైష్పత్తిక ప్రాతినిధ్యం, ఒక ఓటు బదిలీ పద్ధతి, రాజ్య సభకు విశిష్ట సభ్యుల నియామకం (12 మందిని ), న్యాయ సంరక్షణ, న్యాయ సంరక్షణ లేని హక్కులు .
- **ఆస్ట్రేలియా రాజ్యాంగం :** ఉమ్మడి జాబితా, ఉభయ సభల సంయుక్త సమావేశం, అంతరాష్ట్ర వ్యాపారము , సహకార సమాఖ్య .
- **వైమర్ రిపబ్లిక్ (జర్మనీ) :** జాతీయ అత్యవసర పరిస్థితి, ప్రాథమిక హక్కులను రద్దు చేసే అధికారం
- **పుర్వపు USSR (రష్యా) :** ప్రాథమిక విధులు , సామ్యవాద సూత్రాలు, ప్రవేశిక లోని సామాజిక , ఆర్థిక, రాజకీయ న్యాయం.
- **కెనడా :** అవశిష్ట అధికారాలు, గవర్నర్‌లను నియమించే పద్ధతి, బలమైన కేంద్ర ప్రభుత్వం, 143 నిబంధన ప్రకారం సుప్రీంకోర్టు సలహాను రాష్ట్రపతి కోరడం .
- **ఫ్రాన్స్ :** స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, గణతంత్ర విధానం, తాత్కాలిక సభాధ్యక్షుల నియామకం .
- **జపాన్ :** చట్టం నిర్దేశించిన పద్ధతి , 21 వ నిబంధన లోని జీవించే హక్కు .
- **దక్షిణాఫ్రికా :** రాజ్యాంగ సవరణ పద్ధతి ( 368 ) , రాజ్య సభ సభ్యుల ఎన్నిక పద్ధతి .
- **స్విట్జర్లాండ్ :** ప్రధానమంత్రి, మంత్రి మండలి, సమిష్టి బాధ్యత.

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



**1. విషవత్తులు అనగా**
1. మార్చి 21న, సెప్టెంబరు 23న ప్రపంచమంతా పగలు, రాత్రి సమానంగా ఉండుట.
2. జూన్ 21న సూర్యుడు కర్కటరేఖపై నిటారుగా పడుట.
3. డిసెంబర్ 22న, సూర్యుడు మకరరేఖపై నిటారుగా పడుట.
4. జూన్ 21న, డిసెంబరు 22న పగలు, రాత్రులు సమానంగా ఉండుట.

**2. భూభ్రమణ దశ**
1. తూర్పు నుండి పడమరకి
2. పడమర నుండి తూర్పుకు
3. ఉత్తరం నుండి దక్షిణంకి
4. దక్షిణం నుండి ఉత్తరంకి

**3. భూ పరిభ్రమణానికి పట్టు సమయం**
1. 365 రోజులు 2. 366 రోజులు
3. 365 రోజుల 5.56 గంటలు
4. 366 రోజుల 5.56 గంటలు

**4. అక్ష ధృవత్వం అనగా**
1. రాత్రి వేళల్లో దక్షిణాన ధృవనక్షత్రాన్ని చూడటం
2. భూమి అక్షం ఎల్లపుడు ఒకే వైపుకు ఉండకపోవటం
3. భూమి అక్షం అప్పుడప్పుడు ధృవనక్షత్రం వైపు ఉండటం.
4. భూమి అక్షం ఎల్లపుడు ధృవనక్షత్రాన్ని చూపించడం.

**5. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) - సూర్యుడు తూర్పున ఉదయించి పశ్చిమాన అస్తమిస్తున్నాడు.
కారణం (ఆర్) - భూమి పడమర నుండి తూర్పుకి భ్రమణం చెందుతుండడం వలన.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**6. క్రింది వాటిని జతపరచుము.**

| రోజు | సూర్యుని కిరణాలు ప్రసరించే అక్షాంశం |
|---|---|
| 1. మార్చి 21 | ఎ. $0^0$ అక్షాంశం |
| 2. జూన్ 21 | బి. భూమధ్యరేఖ |
| 3. సెప్టెంబరు 23 | సి. మకరరేఖ |
| 4. డిసెంబరు 22 | డి. కర్కటరేఖ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**7. క్రింది ఏ పరిస్థితులు ధృవ ప్రాంతాల్లో కనిపిస్తాయి?**
ఎ. పగలు ఉన్న సమయంలో సూర్యుని కిరణాలు నిటారుగా పడతాయి.
బి. ధృవ ప్రాంతం సూర్యోదయం అయ్యే ప్రదేశానికి కొంచెం ఎత్తులో ఉంటుంది.
సి. ఆర్కిటిక్ సముద్రం సంవత్సరం పొడవునా గడ్డకట్టుకుపోయేంత చలి పరిస్థితులు ఉంటాయి.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**8. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతూ అక్షం వంగి లేదనుకుంటే క్రింది ఏ పరిస్థితి ఏర్పడి ఉండేది?**
1. ఇప్పుడు ఉన్న పరిస్థితులే ఉండావి.
2. ధృవాలకు ఎక్కువ వేడి లభించేది.
3. చంద్రుడిపై ఉన్న పరిస్థితులు భూమిపై ఉండేవి
4. ఉత్తర, దక్షిణార్ధ గోళాలకు ఒకే మోతాదులో వేడి లభించేది.

**9. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ప్రతిపాదన (ఎ) - ధృవప్రాంతంలో వేసవికాలం (పగలు) ఉన్న 6 నెలల కాలంలో కూడా అంతగా వేడెక్కదు.
కారణం (ఆర్) - సూర్యోదయం అయ్యే ప్రదేశానికి (క్షితిజ రేఖ లేదా దిగ్మండలం) కొంచెం ఎత్తులో ధృవప్రాంతం ఉంటుంది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం
4. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.

**10. అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం**
1. జపాన్ 2. ఇంగ్లాండ్
3. నార్వే 4. థాయ్‌లాండ్

**11. క్రింది వాక్యాలను పరిశీలించి వాటిలో సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. భారతదేశంలో దక్షిణాన తమిళనాడు, కేరళ, అండమాన్‌లలో చలికాలంలో చాలా చల్లగా ఉండదు.
బి. ఈశాన్య రాష్ట్రాలలో వేసవికాలంలో చాలా వేడిమి ఉండదు.

## Earth Movements and Seasons

## భూ చలనాలు-ఋతువులు




## భూ చలనాలు - ఋతువులు

సి. ఉత్తర భారతదేశంలో ఎక్కువభాగం ఈ మూడు కాలాల్లో వెచ్చని వేసవికాలాలు, చల్లటి శీతాకాలాలు మరియు వర్షపు ఋతుపవనాలు ఉండవు.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మాత్రమే 4. ఎ,బి మరియు సి

**12. క్రింది వాటిలో సరిగ్గా జత చేసిన దానిని గుర్తించుము.**
ఎ. భూమధ్యరేఖకు పూర్తిగా ఉత్తరాన ఉన్న ఖండం ఐరోపా
బి. భూమధ్యరేఖకు పూర్తిగా దక్షిణాన ఉన్న ఖండం ఆస్ట్రేలియా
సి. భూమధ్యరేఖకు ఉత్తరాన, దక్షిణాన విస్తరించిన ఖండం ఉత్తర అమెరికా
1. ఎ మరియు బి 2. బి మరియు సి 3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి

**13. క్రింది వాటిలో ఏది కాలాల క్రమాన్ని ప్రభావితం చేయని అంశం?**
ఎ. భూమి బంతిలాగా గోళాకారంలో ఉండటం, దాని ఉపరితలం ఒంపు తిరిగి ఉండటం
బి. భూమి భ్రమణం చెందటం.
సి. భూమి చుట్టూ చంద్రుడు నెలకు ఒకసారి తిరగటం.
డి. సూర్యుడి చుట్టూ భూమి తిరిగే తలంతో పోలిస్తే తన చుట్టూ తాను తిరిగే అక్షం ఒంపు కలిగి ఉండటం.
ఇ. భూమి పరిభ్రమణం
1. ఎ మరియు బి 2. బి మరియు ఇ
3. సి మాత్రమే 4. డి మాత్రమే

**14. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నపుడు సంవత్సరమంతా దాని అక్షం ఒకే వైపుకు వంగి ఉండదు.
బి. అది ధృవనక్షత్రం వైపు చూపిస్తూ ఉండుటను 'అక్ష ధృవత్వం' అంటారు.
సి. రాత్రివేళ్ళల్లో ఉత్తరాన ధృవనక్షత్రం కనిపిస్తుంది.
1. ఎ & బి నిజం, సి తప్పు
2. ఎ,బి & సి నిజం
3. ఎ నిజం, బి & సి తప్పు
4. ఎ తప్పు బి మరియు సి నిజం

**15. క్రింది వానిలో సరిగ్గా జత చేసిన దానిని గుర్తించుము.**
ఎ. కర్కటరేఖ నుండి మకరరేఖకు మధ్య ఉన్న ప్రాంతం : ఉష్ణ మండలం.
బి. ఉష్ణమండలం - ధృవమండలం మధ్య ఉన్న ప్రాంతం : అతిశీతల మండలం.
సమ శీతోష్ణమండలం నుండి ధృవాల బిందువుల వరకు : శీతల మండలం.
1. ఎ మరియు సి 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**16. భూమిపై కాలాల క్రమాన్ని ప్రభావితం చేయని అంశం?**
1. భూ భ్రమణం
2. భూమి అక్షం ఒంపు కలిగి ఉండటం
3. భూ పరిభ్రమణం
4. ఖండాలు, మహాసముద్రాల విస్తరణ

**17. భూమి అక్షం**
1. 66 $^1/_2{}^0$ వంగి ఉంది
2. $23^1/_2{}^0$ వంగి ఉంది
3. $90^0$ కోణంలో కక్ష్య తలంపై ఉంటుంది.
4. వంగి ఉండి, సంవత్సరమంతా ఒకే వైపుకు ఉండదు.

**18. క్రింది వాటిలో సరిగ్గా జతపరచిన వాటిని గుర్తించుము.**
ఎ. కర్కటరేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెల జూన్
బి. మకరరేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెల డిసెంబరు.
సి. భూమధ్య రేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెలలు జనవరి, అక్టోబరు.
1. ఎ మరియు సి 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. సి మాత్రమే

**19. పగలు-రాత్రులు సంభవించడం, స్థానిక ఉష్ణోగ్రతలు గాలులు కదలికలకు కారణం క్రింది వాటిలో ఏది?**
1. భూ భ్రమణం 2. భూ పరిభ్రమణం
3. చంద్రుడు భూమి చుట్టూ తిరగడం
4. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ భూమి చుట్టూ తిరగడం.

**20. సూర్యుడు ప్రకాశవంతంగా చేసే భూమి యొక్క గోళాకారపు అంచును ఏమంటారు?**
1. ప్రకాశ అంచు 2. ప్రకాశ భూమి
3. ప్రకాశ అర్ధవృత్తం 4. ప్రకాశ వృత్తం.

**జవాబులు :** 1)1, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)3, 8)4, 9)1, 10)3, 11)2, 12)1, 13)3, 14)4, 15)1, 16)4, 17)2, 18)3, 19)1, 20)4

**పొదం సుధాకర్**
ఫ్యాకల్టీ
9849972622



## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

సూర్య



# విజ్ఞాన భాండాగారాలు..గ్రంథాలయాలు

**– గ్రంథాలయ అధికారి ఎన్. రాకేష్**
**– ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు**



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గ్రంథాలయ అధికారి రాకేష్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అపారమైన విజ్ఞాన్ని అందించే విజ్ఞాన బాండాగారాలు గ్రంథాలయాలని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి ఎన్ రాకేష్ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో చివరిరోజైన గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు, పాఠకులకు వ్యాసరచన, క్విజ్, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల, గ్రంథాలయం విజ్ఞాన సంపదలో రెండు కళ్ళలాంటివని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని, విద్యార్థులను విద్యావంతులుగా, విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గ్రంథాలయ పాత్ర ఎంతో ఉందన్నారు. వేలకు వేలు పెట్టి పుస్తకాలు కొనలేని విద్యార్థులకు, పట్టభద్రులకు గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారు లక్షలు పోసి కోచింగ్‌లకు వెళ్లేందుకు స్తోమతలేని వారికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సక్రమంగా, సరైన సమయంలో గ్రంథాలయాలను వినియోగించుకుంటే ఉజ్వల భవిషత్‌ను సొంతం చేసుకోవచ్చన్నారు.వెలకట్టలేని విజ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయాలేనని అన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అపారమైన విద్య జ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం సుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ముఖ్య అతిథులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిణీ తోటమ్మ ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలను గత వారం రోజులుగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్, వెల్దుర్తి బీసి బాలికల వసతి గృహ అధికారిణి గిరిజాదేవి, ఇరిగేషన్ ఏఈలు రాజు, వెంకటేష్, కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ అధ్యాత్మికవేత్త అనంత అనీల్, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రంథాలయ అధికారిణీ తోటమ్మ వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సెల్‌ఫోన్లు వదిలి పుస్తకాలు చేప పట్టినప్పుడే తల్లిదండ్రుల కళలు సాకారం చేయగలరన్నారు. గ్రంథాలయాలను విద్యార్థులు భక్తులు పుణ్యక్షేత్రాలు, ఆలయాలను సందర్శించినట్లు సందర్శించాలని కోరారు. బీసి బాలికల వసతిగృహ విద్యార్థినీలు 8 బహుమతులు, శ్రీవిద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు 5బహుమతులు, శ్రీసాయిస్కూల్ విద్యార్థులు 4 బహుమతులను గెలుచుకున్నట్లు గ్రంథాలయ అధికారిణీ తోటమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, పరశురాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



బి.సి రాజారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె గ్రంథాలయంలో 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు అందులో భాగంగా గురువారంనాడు ముగింపు కార్యక్రమానికి బి.సి రాజారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత తగ్గిపోతుందని అన్నారు. గ్రంథాలయాల పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు విద్యావ్యవస్థను బాగు చేయాలని ఉద్దేశించి గ్రంథాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరికీ గ్రంథాలయాల్లో ఉచిత ప్రవేశం కల్పించి అవసరమైన పుస్తకాలు నిల్వ ఉండేలా చూశారన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో గ్రంథాలయాలను విస్మరించి టెక్నాలజీవైపు మొగ్గు చూపుతూ విజ్ఞానాన్ని దూరం చేసుకుంటున్నారన్నారు. నేటి యువత సెల్‌ఫోన్ మోజులో పడి సమయాన్ని వృధా చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు శీనయ్య, గ్రంథాలయ అధికారి మధుశేఖర్, భానుముక్కల సొసైటీ ఛైర్మెన్ అత్తార్ అబ్దుల్ కలాం, బిజేపి నాయకులు బచ్చు శరత్ చంద్రకుమార్, జంగంశెట్టి, ఇస్మాయిల్ ఖాన్, మల్లారెడ్డి, నాగరాజు, భరతుడు, ఫణీంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎం.ఈ.ఒ మనోహర్ రెడ్డి

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన దొర్నిపాడులోని గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి ఎస్. అఖిలాబేగం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాల్లో విద్యార్థులకు వ్యాసరచణ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారి కె. మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని పాఠశాలస్థాయి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మనోహర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరీ, గ్రంథాలయ అధికారి అఖిలాబేగం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** వార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని 42వ వార్డు టిడిపి ఇంచార్జ్ తిమ్మారెడ్డి అన్నారు. గురువారం సచివాలయ సెక్రటరీ, టిడిపి వార్డు ఇంచార్జ్ తిమ్మారెడ్డి ఆద్వర్యంలో 42వ వార్డులోని వాణిజ్య నగర్‌లో మురుగు కాలువలు, రోడ్లను పంచాయతీ కార్మికుల చేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మంత్రి టీజీ భరత్ సహకారంతో వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని కలిసిన ఎర్రకోట కుటుంబం



కోట్లను కలిసిన ఎమ్మిగనూరు వైకాపా నాయకులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్నూలు మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని గురువారం రాష్ట్ర వైకాపా పార్లమెంటరీ కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్‌రెడ్డి, ఎర్రకోట పవన్ కళ్యాణ్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కర్నూలులో కలిశారు. ఎమ్మిగనూరు, కోడుమూరు ప్రాంతాల సమస్యలను అవగాహన పట్టుకునే విదంగా యువనేత రాజీవ్‌రెడ్డి సలహాలను కోరడం హర్షించదగ్గ విషయం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావడంతో ఎంతో శుబపరినామం అన్నారు. రానున్న ముందుకాలానికి కూడా రాజీవ్‌రెడ్డి యువతకు ఆదర్శంగా నిలబడే నాయకుడిగా ఎదగాలని కోట్ల ఆకాంక్షించారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల, నందవరం మండలాల్లో ఉన్న పట్టు విషయం తెలిసిందే ఆయన అనుచరులతో ఎమ్మిగనూరులో వైకాపాను మరింత బలోపేతం చేసే చర్యల పట్ల చర్చ జరిగినట్లు తెలుస్తుంది. 2029 ఎన్నికల్లో ఎమ్మిగనూరులో వైకాపా జెండా ఎగరేసే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.

## బాలాంజనేయ స్వామి దేవాలయంలో దీపోత్సవం

**హొళగుంద, మేజర్ న్యూస్:** స్థానిక కోట వీధిలో ఉన్న బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక అమావాస్య ముగింపు సందర్భంగా దీపోత్సవ కార్యక్రమాలను భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో, పాల బావిలో దీపాలను వివిధ రూపంలో అలమర్చి భక్తిశ్రద్ధలతో స్వామివారి నినాదాలతో దీపాలను వెలిగించారు. దీపాల కాంతులతో దేవాలయం ప్రాంగణం శోభిల్లింది.కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

**దేవాలయ దర్గాలో ప్రత్యేక పూజలు:** అమావాస్య సందర్భంగా మండలంలోని దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి దేవాలయంలో, స్థానిక శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఎల్లార్తి షేక్షావలి షాషావలి తాత దర్గా భక్తులు ప్రత్యేకంగా ఫాతిహాల్ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాలు దర్గాలో భక్తుల సందడి నెలకొంది.

# చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి

**ఎంపిడిఓ శ్రీనివాసరావు**



గుడ్లను పరిశీలిస్తున్న ఎంపిడిఓ శ్రీనివాసరావు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు క్రమం తప్పకుండా అందించాలని ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిప్యూటి ఎంపిడిఓ ప్రభాకర్‌లు సూచించారు. గురువారం మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని ఇరువురు సంయుక్తంగా కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలోని గుడ్లను, రికార్డులను వారు పరిశీలించారు. **ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ పరిశీలిన:** ఏనుగుమర్రి గ్రామంలోని గ్రామపంచాయితీ ఎస్‌డబ్ల్యూపిసి షెడ్‌ను ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిప్యూటి ఎంపిడిఓ ప్రభాకర్‌లు సందర్శించారు.

# పనితీరు మెరుగు పరుచుకోండి



మాట్లాడుతున్న అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్య సిబ్బంది తమ పనితీరు మెరుగుపరచుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డిలు హెచ్చరించారు. గురువారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురమిత్ర, పిజిఆర్‌ఎస్ పత్రికల్లో వచ్చే కథనాలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాల శుభ్రతకు తీసుకునే సమయంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్లను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తనిఖీలు, జరిమానాలు తప్పనిసరిగా విధించాలని ఆదేశించారు. మొండి ట్రేడ్ లైసెన్స్, వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు.

## ఏపిఐఐసికి భూములను హద్దులు కేటాయించి త్వరగా అందచేయాలి



తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జెసి నూరుల్ కమర్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఏపిఐఐసికి కేటాయించిన భూముల హద్దులను గుర్తించి త్వరగా అప్పజెప్పాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సందీప్ కుమార్, మండల తహశీల్దార్ విద్యాసాగర్, డిప్యూటీ తహశీల్దార్ సతీష్‌తో సమావేశమై ఏపిఐఐసి భూముల వివరాలను, మ్యాప్‌లను పరిశీలించారు. అధికారులతో జెసి మాట్లాడుతూ త్వరగా ఏపిఐఐసి వారికి భూములను అందించాలని అలాగే గార్గేయపురం నుండి వస్తున్న వాటర్ పైప్‌లైన్‌కు మార్కింగ్ చేయాలని ఏపిఐఐసి వారికి సూచించారు. అనంతరం ఏపిఐఐసి భూముల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం | 21 నవంబరు 2025

# సచివాలయాల్లో సేవాపత్రాలకు సర్దుబాటుచర్యలు

**★సాంకేతిక పరికరాల రిపేరికి అధికారులు సుముఖం**
**★ఆయా సచివాలయాల్లో వివరాలు కోరిన వైనం**
**★" సూర్య " ఎఫెక్ట్**




**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రజాసేవనే పరమావదిగా నెలకొల్పిన సచివాలయ వ్యవస్థలో అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టేలా సాంకేతిక పరికరాలు పనిచెయ్యకుండా మొరాయించాయి.. ఈ కారణంగా ప్రజలకు కాగితం ముక్క కూడ ఇవ్వలేని దుస్థితికి సచివాలయాలు చేరుకున్నాయి.. ఇలాంటి పరిస్థితులను నేటిదిన పత్రిక " సూర్య " నిన్నటి దినం గురువారం సంచికలో " సేవాపత్రాలకు తప్పవా ప్రదక్షిణలు " అనే శీర్శిక ప్రచురితం చేసిన నేపద్యంలో ఎట్టకేలకు పై అధికారులు స్పందించారు. పురపాలనలో బాగంగా వార్డు సచివాలయాల్లో సేవాపత్రాలు అందించే సర్దుబాటు చర్యలకు పై అధికారులు సుముఖం చూపారు. ఎమ్మిగనూరు పట్టణంలో పురపాలన పరిధిలో ఉన్న 26 వార్డు సచివాలయాల్లో ఏఏ సాంకేతిక పరికరాలు పాడైపోయ్యాయని వాటి వివరాలు అందించాలనే ఆదేశాలు సచివాలయ సిబ్బందికి అందజేశారు. మొరాయించిన కంప్యూటర్లు, ప్రింటర్లుతో పాటు స్టేషనరీ వివరాలు అందించాలని సూచించారు. వివరాలు సేకరించిన పిదప సాంకేతిక పరికరాలను రిపేరిచేయించి ప్రజాసేవకు చేరువచేస్తామని మున్సిపల్ అధికారులు సుముఖం వ్యక్తం చెయ్యడంతో సచివాలయ సిబ్బంది పడుతున్న కష్టాలు, పుర ప్రజలకు వస్తున్న నష్టాలకు విముక్తులు అవుతారు..

# డిగ్రీ బాలికల వసతిగృహంలో అరకొర వసతులు

**– మెనుపాటించకుండా ఇష్టానుసారంగా నాణ్యతలేని ఆహారం**
**– కోడి గుడ్డు ఊసేలదేంటున్న విద్యార్థులు**
**– బాత్రుంల సమస్యతో సతమతమవుతున్న బాలికలు**
**– వసతి గృహాన్ని తనిఖీ చేసిన డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాలకు, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యనందించాలనే గొప్ప ఆశయంతో వసతిగృహాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తే అరకొర వసతులు కల్పిస్తు వార్డెన్‌ల నిర్లక్ష్యం వల్లల ప్రభుత్వం ఆశయాలు నీరు కారిపోతున్నాయని జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి మెంబర్ లింగాల నాగరాజు అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణం దుద్యాల రస్తాలో ఉన్న డిగ్రీ బాలికల వసతిగృహాన్ని డివిఎంసి మెంబర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహంలో బాలికలు అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తాగేందుకు నీరు కూడా లేకపోవడంతో పక్కనే ఉన్న డిగ్రీ కళాశాలలో బాటిళ్ళతో పూటకోసారి తెచ్చుకోవాల్సిన దుస్తితి ఉందన్నారు. మెను ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాల్సి ఉండగా ఉన్నదాంట్లో సర్దుతో నాణ్యతలేని ఆహారాన్ని వడ్డించడంపై బాలికలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు కోడిగుడ్డు అందించాల్సి ఉండగా గుడ్డును చూసి చాలరోజులైందనడంతో విస్తుపోయానని అన్నారు. బాత్రులు అపరిశుభ్రంగా ఉండడంతో మా బాధ వర్ణానా తీతం అంటూ బాలికలు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. 9 గదులు ఉండగా రెడు ఒక్క గదిలోనే కరెంట్ ఉంటుందని, ఆ గదిలోనే అందరం


భోజనాన్ని తనిఖీ చేస్తున్న డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు

సర్దుకోవాల్సిన పరిస్థితి ఉన్నట్లు బాలికలు తెలిపాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలు చదువుకుంటారని కొండంత ఆశలో వసతిగృహాలకు పంపిస్తే వార్డెన్‌లు నిర్లక్ష్యం వహిస్తు కనీస వసతులు కల్పించకపోగా కడుపునిండ ఆహారం కూడా అందించపోవడం బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చే శారు. ఉన్నతాధికారులు స్పందించి వసతిగృహాన్ని తనఖీ వార్డెన్‌పై చర్యలు తీసుకోని బాలికలకు సరైన వసతులు కల్పించాలని ఆయన కోరారు.

# నందీశ్వరుడు పెళ్లి పెద్దగా చూడముచ్చటగా శ్రీశివపార్వతుల కళ్యాణోత్సవం

**– ప్రథమగణాలే మోయగా శ్రీప్రథమనందీశ్వరుడి పల్లకీ ఉత్సవం**
**– కార్తీక అమావాస్య కార్తీక ఆకాశదీపోత్సవం**



**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో నందీశ్వరుడు పెళ్లి పెద్ద వహించగా..శివ గణాలు అయ్యవారు అమ్మ వారి పెళ్ళి ఏర్పాట్లు చూడగా.. భక్తుల శివనామస్మరణలు, శ్రీప్రథమనందిలో గణాలు పల్లకీని మోయగా శ్రీకేదారే శ్వరిదేవి సమేత శ్రీప్రథమనం దీశ్వరుడి పల్లకీ ఉత్సవం జరగగా..ఎన్‌జిఓ కాలనీలో ఉన్న అమ్మస్పటిక లింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక అమావాస్య ఆకాశదీపాన్ని వెలిగించగా శ్రీపార్వతీ పరమేశ్వరుల పరిణయం ఎంతో వైభవంగా కొనసాగింది. గురువారం కార్తీక అమావాస్య ముగింపు పురస్కరించుకుని పట్టణంలోని శివాలయాలు శివనామ స్మరణలతో, రుద్రాభిషేకాలతో, మహాన్యాస ఏకాదశ అభిషేకాలు చేశారు. పట్టణంలోని పాత పట్టణంలో వెలసిన పురాతన ఏకైక శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో వేద పండితులు శశిభూషణ్ సిద్దాంతి ఆచార్యత్వంలో ఆలయ శాశ్వత ధర్మకర్తలు భద్రిశెట్టి అమర్‌నాథ్ దంపతులు, భద్రిశెట్టి శివానంద ప్రసాద్ దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కైలాసవాసి శ్రీశివపార్వతులకు జరిగిన



కళ్యాణోత్సవం అత్యద్భుతంగా కొనసాగింది. ఆలయం పంచాక్షరీ మంత్రపఠనంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రీబసవేశ్వరస్వామి అత్యంత సుందరంగా ముస్తాబు కాగా...శ్రీస్పటిక లింగేశ్వరస్వామిని ఉసిరికాయలతో అలంకరించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని ఆద్యంతం భక్తులు రెండు కనులు చాలవేమోన్నంతగా వీక్షించారు. అలాగే నవనందులలో ఒకటైన శ్రీ ప్రథమనందీశ్వరుడి పల్లకీ ఉత్సవం అత్యంత వైభవంగా ఆలయం చుట్టూ నిర్వహించారు. గణాలు స్వామి అమ్మ వారి పల్లకీ వెంట నడవగా ఉత్సవంగా అత్యంత వైభవంగా కొనసాగింది. అలాగే ఎన్‌జిఓ కాలనీలో వెలసిన అమ్మస్పటిక లింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి యోగానంద ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించగా భక్తుల కోలాహలం మధ్య ఆకాశదీపోత్సవం అత్యంత వైభవంగా సాగింది. సాయంత్రం శ్రీపార్వతీపరమేశ్వరుల ఊరేగింపు నందికోల సేవతో అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు మహాప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

# వెలుగోడు గాంధీనగర్‌లో చోరీ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**

వెలుగోడు పట్టణం గాంధీనగర్‌లో బుధవారం సాయంత్రం చోరీ జరిగింది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల మేరకు.. గాంధీనగర్ నివాసి కుప్పల రమణయ్య పట్టణంలోని పాణీపురి బండి పెట్టుకొని జీవనం చేస్తున్నాడని, ప్రతి రోజు సాయంత్రం బండి దగ్గర ఉంటాడని, అదే విధంగా 19వ తేదీ బుధవారం సాయంత్రం ఇంటికి తాళాలు వేసి వచ్చిన సమయంలో పనులు ముగించుకొని తిరిగి రాత్రి 8 గంటలకు ఇంటికి వెళ్లి చూడగా గుర్తు తెలియని నేరస్తులు ఇంటి తాళాలను పగులగొట్టి బీరువాను పగులగొట్టి బీరువాలో ఉన్న రూ.60 వేల నగదు, 24 గ్రాముల బంగారు నక్లెస్ రూ.1.35 లక్షలు, రూ.3 వేల విలువ గల సెల్‌ఫోన్‌ను మొత్తం విలువ రూ.1.98వేల విలువ గల సొమ్మును దొంగిలించుకుపోయారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రయాణికులు అధికమై .. ఠాణాకు చేరిన ఆర్టీసీ బస్సు


పోలీస్ స్టేషన్ ముందున్న ఆర్టీసి బస్సు

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** అమావాస్య రోజున కౌతాళం మండలం ఉరుకుంద లో వెలసిన శ్రీ వీరన్నస్వామి దర్శనానికి భక్తులు తండోప తండాలుగా బయలుదేరడం ఆనవాయితీ.. అసలే మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం, కార్తీక అమావాస్య కావడం ఈ నేపద్యంలో మహిళలు అధిక సంఖ్యతో పుణ్యక్షేత్రాల దర్శనంకు పనిగట్టుకుని వెలుతున్నారు. ఇదంతా తెలిసినా ఆర్టీసి అధికారులు పుణ్యక్షేత్రాలకు అదనంగా బస్సు సర్వీసులు నడపకపోవడంతో బుదవారం ఉరుకుంద వెల్లే రాత్రి బస చేసే బస్సులో ఏకంగా 120 మంది ప్రయాణికులు ఎక్కారు.. మాలపల్లి .. కోసిగి రహదారి అద్వాన్నంగా ఉన్న నేపద్యంలో ప్రయాణికులు అధికంగా ఉంటే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని డ్రైవర్, కండక్టర్లు ఆందోళన చెందుతూ అధికంగా ఎక్కిన ప్రయాణికులను దిగిపోమన్నా ఎక్కడికి బస్సు దిగకపోవడంతో ఆ రాత్రి వేళ ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ ముందు బస్సు నిలిపేసి అక్కడి పోలీసులకు విషయాన్ని వివరించారు. ఆదారిలో వెల్లేది అదే చివరి బస్సు కావడంతో ప్రయాణికులు అధికంగా ఎక్కిన విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు ఆర్టీసి అధికారులతో చర్చించి మరో బస్సును ఏర్పాటు చేసి ప్రయాణికులను ఉరుకుంద క్షేత్రానికి పంపారు. కార్తీకమాసం అమావాస్య కావడంతో ప్రయాణికులు అధికంగా రావడం ప్రయాణ ఇబ్బందులు కలుగుతున్నట్లు ఆర్టీసి అధికారులు తెలుపుతున్నారు.

# ఎస్ఎస్ఏ పిఓగా డాక్టర్ లోకరాజు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :**



కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్‌గా డాక్టర్ లోకరాజును నియమిస్తూ గురువారం ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులను జారీ చేసింది. లోకరాజు ప్రస్తుతం డోన్‌లో జీవిఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఏడాది పాటు ఫారిన్ సర్వీస్ కింద ఎస్ఎస్ఓ పిఓగా కొనసాగుతారు. ప్రస్తుత ఇంచార్జ్‌గా కర్నూలు డిఈఓ శామ్యూల్ పాల్ కొనసాగుతున్న సంగతి విషయమే.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**


వినతిపత్రం అందచేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

నూతర రాజధాని అమరావతిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర సంఘటన కార్యదర్శి తూముకుంట ప్రతాప్‌రెడ్డి, నగర అధ్యక్షులు ఇన్నెం రజనీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సిద్దం రాజా రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు ధారా హరినాథ్ రెడ్డిలు అన్నారు. గురువారం రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని అమరావతిలో ఉయ్యాలవాడ నరసింమారెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టించాలని అలాగే కడప జిల్లాలో కాశిరెడ్డి నాయన సమాది మందిర నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు వెంటనే ఇప్పించాలన్నారు. యోగి వేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక సెలవు దినంగా ప్రకటించి, అనంతపురం జిల్లాలో ఉన్న యోగి వేమన సమాధి మందిరానికి నిధులు కేటాయించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ డిమాండ్లన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేలా జిల్లా అధికారులకు వినతిపత్రం అందచేసినట్లు వారు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి – మంత్రి ఫరూక్



వినతులను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. గురువారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండ కూడదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు అదేశాలు జారీ చేశారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరుపున, తెలుగుదేశం పార్టీ తరుపున నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.